Regd No N.44
M. 3813

విడిపత్రిక ౦-౧-౦

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక 103443

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ న్వభాను మాఘ శు. ౧౦ [౫-౫-౧౯౪౪] సోమవారము ● సంచిక ౭౫

ఒరిస్సా తీరముపై శత్రు విమానములు

ఫిబ్రవరి ౨వ తేది శ్వేనజాతీయుని ఒక శత్రువిమానము ఒరిస్సాసముద్రతీరభాగముపైకివచ్చి కొద్దిగా బాంబులను వేసెను. నష్టమేమియు కలుగలేదు, ప్రవాదికి గాయములుతగులలేదు.

రష్యా

రష్యాలోశత్రుకపురుగాసన లెనిన్గ్రాడునుండి [illegible] రష్యనుసేనలు పడమటి ముఖముపై జర్మనుసేనలను తరుముకొనుచుపోయి ఎస్తోనియాసరిహద్దును [illegible] కింగ్సీప్ను పట్టుకొని ఎస్తోనియాలోపోయి నార్వా నదనిచేరినవి.

[illegible]

ఇప్పుడు కింగ్సీప్నుండి లూగానదీ ముఖద్వారము వరకు [illegible] రష్యనుల సేనలు ఆక్రమణచేసియున్నవి, [illegible]

మాస్కోనుండి లెనిన్గ్రాడునకుపోవురైలు బాట [illegible] ఇప్పుడు రష్యనులు తమరాకపోకలకు ఉపయోగించుకొనగలుగుచున్నారు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఇటలీ

ఇటలీలో బ్రిటిషుమిత్రమండలి వారి సేనలు [illegible] ఆనేకస్థానములయందు భేదించినవి. [illegible] జర్మనుసేనల [illegible] బ్రిటిషుమిత్రమండలి సేనలు [illegible] దూరంలోకిచేరినవి- [illegible]

ఉస్మానాబాదులో ఉపవాసాలు

దక్కన్ క్రానికల్లో (ఇఫిబ్రవరి) ఇట్లు వ్రాసినారు.

ఉస్మానాబాదులో బియ్యం మాయమైంది. జొన్నలుకూడా దొరుకుట తక్కువైనది. ఆనేకులు తిండికిదొరుకక ఉపవాసముంటున్నారు. ఒక [illegible] ధాన్యాలను వెంటనే సంపకంచే [illegible] ప్రజలు ప్రభుత్వానికి [illegible]

సేనలను తరిమివేసే యుద్ధము పోరాటము జరుగుచున్నది- [illegible] రోమునగరమునుండి [illegible] మిత్రమండలిసేనలు [illegible] మిత్రమండలి [illegible] రోమునగరములోని [illegible] రాపిడోనది [illegible] జర్మనుల సేనలు [illegible] కాసినోనగరములో [illegible] పోరాటము చాలా ఘోరమైనది-

ఇతర రంగములు

పసిఫిక్ ప్రదేశమందు మార్షల్ దీవులలో అమెరికనులసేనలు [illegible] అను దీవి పట్టుకొనినవి. [illegible]

న్యూగినీలో [illegible] ఒక్కొక్క గ్రామములను జపానీయ సేనలు పట్టుకొనినవి.

[illegible]

బర్మా

బర్మాలో [illegible]

బర్మాలోను, పసిఫిక్ దీవులలోను, యూరపు ఖండమందును శత్రువుల సేనలకు ముఖ్యములైన ప్రదేశములపై మిత్రమండలి విమానాల దాడులు మామూలుగా జరుగుచున్నవి.

ఆలంపూరు వార్తలు

ధాన్యసంగ్రహణం

మా తాలూకాలో [illegible] రాయుచూరు [illegible] ధాన్యసంగ్రహణంపథ జరిగె [illegible] తహసీల్ కచ్చేరీ [illegible] బంద్ అన్నారు. తహసీల్ గుమాస్తాలను అందరినీ వెంట పోలీసుజవానులను తహసీల్ [illegible] గ్రామాలమీదికంపినారు. [illegible] సర్కారీభాగంపూర్తిగా రైతులనుండి వసూలు [illegible] తాలూకా మొత్తను గ్రామాల పటేలుపట్వారీలకు [illegible] పటేలుపట్వారీలు [illegible] ధాన్యం పూర్తిగా [illegible] చేసిరి. చాలా గ్రామాలలో వసూల్లుకయినవి. [illegible] తాలూకాలోని అనేక గ్రామాలవారు [illegible] మాఫీచేయించవలె అని [illegible] తహసీల్దారుగారు [illegible] అందుపై చాలామంది ఆలంపూరులోని [illegible] తహసీల్దారుకే విజ్ఞప్తులను రిజిష్టరు చేసి పంపిరి. ప్రతిరిజిష్టరుకైన ఖర్చులు భరించవలసివచ్చెను. కొన్ని గ్రామాలకు తహసీల్దారు వెళ్ళిచూచి [illegible] వారికి మాఫీయిచ్చె అభిప్రాయము [illegible] గోధుమ [illegible] కొన్నిగోధుమపంటలను [illegible]

పెద్ద దేవర్లు

[illegible]

నాటకాలు

[illegible]

హైద్రాబాదు రేడియో

తెలుగు కార్యక్రమము

మంగళవారము [illegible] ౧౯౪౪. ౭ నుండి ౭-౧౫ వరకు హిందూసమితికుటుంబం — శ్రీమతి వి. టి. ఆశ్లేష గారు.

శనివారం. [illegible] ౧౯౪౪ [illegible] వరకు మూడు హైద్రాబాదు వాయుదళాలు- (ప్రసంగం)

మంగళవారం, [illegible] ౧౯౪౪. ౭ నుండి ౭-౧౫ వరకు తెనుగుకవిత్వంలో ప్రకృతి — శ్రీ హమ్మను [illegible] గారు.

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ ౧౩ సోమవారము

రెడ్ క్రాస్

రెడ్‌క్రాస్ సంఘము అనియు సెంట్‌జాన్ అంబులెన్సు సంఘము అనియు రెండు సంఘాలు యుద్ధబాధితులకు సహాయము చేయుచున్నవి.

స్విస్సు దేశపు వ్యాపారి యగు హెన్రీ డునన్ట్ అనేవాడు రెడ్‌క్రాసు సంఘాన్ని స్థాపించినాడు. యుద్ధములో గాయపడినవారికి శత్రు మిత్ర భేదము లేకుండా అందరున్నూ సాయపడవలెనని హెన్రీ దేశదేశములందు ప్రచారము చేసెను. తుదకు స్విస్ ప్రభుత్వమువారు యూరోపు, అమెరికా దేశాలవారిని ఆహ్వానమిచ్చిరి. వారిలో ౧౬ దేశాలవారు అక్కడికి వెళ్ళిరి. "యుద్ధములో ఉభయ వర్గాలవారున్నూ చికిత్సచేయు సంఘమువారిని తటస్థులనుగా చూచి సహాయము చేయవలెను" అని అచ్చట తీర్మానించిరి. ఆ తీర్మానమును ౧౨ దేశాలవారు ఒప్పుకొని ౨౨ అగస్టు ౧౮౬౪ నాడు సంతకాలు చేసిరి. ఇట్టి ఘనకార్యమును చేసిన హెన్రీడునంటుగారిని మెచ్చుకొని అతనికి క్రీ. శ. ౧౯౦౧ లో నోబెల్ బహుమానమిచ్చిరి. అతడు ౮౨ ఏండ్ల వృద్ధుడై ౧౯౧౦ లో చనిపోయెను.

ఇక రెండవ సంఘమగు సెంట్‌జాన్ అంబులెన్సునుగూర్చి కొంత తెలుసుకొందము. ఇది ౧౮౭౭లో ఇంగ్లండులో స్థాపింపబడెను. ఏజాతివారైనను దేశమైనను, మతమైననుసరే యుద్ధమైనను, శాంతియైనను సరే అన్ని వేళలలో అందరికిన్నీ సమానముగా వైద్యసేవ చేయుటయే దీని యుద్దేశము.

౧౯౨౦లో ఇండియాలో రెడ్‌క్రాస్ సంఘము స్థాపించుటకై ఒక శాసనము చేసిరి. దానికి వైస్రాయిగారధ్యక్షులు. దానిలోని సభ్యులు విశేషముగా హిందుస్థానీలు. ఈ సంఘమువారు యుద్ధసైనికుల చికిత్సలు, శిశుక్షేమము, మున్నగు పనులను చేయుదురు.

సెంటు జాన్ సంఘముకూడా ఇండియాలో ౪౪ ఏండ్లనుండి పని చేస్తున్నది. ఈసంఘ రచితగ్రంథాలను బహుదేశభాషలలో ముద్రించినారు.

ఈ ప్రపంచ యుద్ధములో పై రెండుసంఘాలు చాలాబాగా పనిచేయుచున్నవి. హిందుస్థానీ యుద్ధఖైదీలకు భోజన పదార్థాలు పంపుట వారి పత్తాతీసి తెలుపుట. ప్రతివారం ౧ లక్ష రూపాయిలకు పైగా వ్యయముజేసి వారికి సహాయము చేయుట, వారికి జాబులందునట్లు చేయుట, వారికి బట్టలు పంపుట, రోగాలువస్తే చికిత్సచేయుట ఇట్టి ఘనకార్యాల నెన్నింటినో చేయుచున్నారు. ఇదంతా మంచికార్యకలాపమని పైననే కనబడుతుంది కదా. ఇట్టి సంఘద్వయానికి ప్రజలు విరివిగా సహాయించే ఖర్చుసి యుంటుందనియు ప్రత్యేకముగా చెప్పనక్కరయేలేదు. ఈసంవత్సరము ఈ సంఘద్వయానికి మూడుకోట్ల రూపాయిలు కావలసియున్నదని తెలియవచ్చినది ప్రజలు తమశక్తికొలది దీనికి సహాయపడుదురు గాక.

ఆంధ్ర మహాసభ

పదకొండవ ఆంధ్రమహాసభను ఈ సంవత్సరం చేయకుండా ఆపివేయుటమేలని కార్యవర్గమువారు నిర్ణయించినారు. ఒకరిద్దరీ నిర్ణయాన్ని పసందు చేయకున్నను అధికసంఖ్యాకులొప్పుకొన్నారు. ఇదిసరియగు సూచన. ఈకష్టకాలములో అయిదారు వేల రూపాయిలు వ్యయముచేసి సభచేసి సాధించునదేమిన్నీ లేదు. దినం ఒకటి రెండు శాసనాలు ఒయలుదేరుతున్నవి కదా. అందొకటి ౫౦ మందికన్న ఎక్కువ మందికి భోజనం పెట్టరాదన్నట్టిది. ఇట్టి క్లిష్టసమయములో సభ యెందుకు? భోజనసామగ్రి ఒకచోటనుండి మరొకచోటికి వెళ్లుటకష్టమైనది. దినమూవచ్చే శాసనాల సంఖ్యనుబట్టి మాకున్నూ ఏశాసనమెట్టిదో జ్ఞాపకముండజాలదు. పల్లెలలో జనులు ఒకచోటినుండి మరొకచోటికి తిండిధాన్యాలను తీసుకొని పోవుటకు కష్టపడుచున్నారు వాటికి సెలవులేదని అంటున్నారు. ఇట్టివో మహాసభలో తిండిసప్లయి యెవరుచేస్తారు. పైసెన్సు కష్టాలు, చాలాను, ధాన్యసంగ్రహణము, లెక్కల సమర్పణము మున్నగు ఎన్నో శాసనాలు వచ్చినవి. రైతులు వ్యాపారులు మహాసభకు వచ్చుటకు కాని, అందులో గల ఉల్లాస పడుటలేదు మహాసభ ఇప్పుడు సంపూర్ణముగా యీకొత్తశాసనాలను గూర్చి ప్రజలకు ఇబ్బందిలేనిరీతిగా కృషి సల్పుటకై సద్వ్యక్తులను వినియోగించవలెను. ఆంధ్రమహాసభను ఈ సంవత్సరం చేయకుండా అపుటయే సముచితమని మేము అభిప్రాయ పడుచున్నాము.

ధాన్యం లెక్క చూపనందుకు ప్రచండశిక్ష

ఖమ్మంలోని పసుమర్తి వీరయ్య అనే వర్తకుడు తనవద్ద నిలువయుండే ధాన్యపు లెక్కలు చూపించలేదని స్థానిక న్యాయాధికారి అతని వద్ద ఉండే ౧౦౦ పల్లాల బియ్యము, ౫౦ పల్లాల వేరుసెనగ, ౨౦ పల్లాల జొన్నలు, జప్తీ చేయవలెనని శాసించెను పైగా ౬ నెలల కఠినశిక్ష విధించెను. హైకోర్టులో మొరపెట్టుకోగా న్యాయమూర్తులుంగారు ౧౦౦౦౦ రూపాయిల జమానతు ౧౧ వేల ముచ్చిలుకా తీసుకొని విచారణ పూర్తియగువరకు విడుదలచేసిరి.

సికిం దాబాదులోను రెసిడెంటు అధికారం కల ప్రదేశాలలోను ఇకముందు ఎవ్వరున్నూ ౫౦ మందికంటె ఎక్కువమందికి విందివ్వరాదనియు ప్రత్యేక పరిస్థితులలో సికిందాబాదు మెజిస్ట్రేటు సెలవుపొందవలెననియు శాసించినారు

౨౧ ఖుర్దాదు ౫౩౫౪ ఫసలీ తర్వాత హైదరాబాదు రాష్ట్రములో పాత అర్ధణాలు పాతపైసలు చెల్లవుఅని ప్రభుత్వము ప్రకటించినది

నవాబ్ కమాల్ యార్జంగ్ బ. గారు చనిపోయినందున హైదరాబాదులో శుక్రవారము నాడు న. మెహిదీయార్జంగ్ బ. గారి అధ్యక్షతలో శోకసభ చేసిరి హిందూముస్లిం లీడర్లు లేవారు చనిపోయినవారి గుణగణాలను వేనోళ్ళ శ్లాఘించిరి

కత్తులు గిత్తులు పట్టగూడదు

హైదరాబాదు నగరములో మహాశివరాత్రి ఉత్సవము జరుగువరకు జనులు కత్తులు మొదలగు ఆయుధాలు పట్టగూడదని శాసించినారు ఉరుసు ఉన్న ఆదేశాజ్ఞ. ఉరుసు అయిపోయింది ఇక హోలీ మిగిలింది.

జయప్రకాశ్ గారింకను డిటెనూగా ఉన్నారు

లాహోరు, ఫిబ్రవరి ౨

అఖిలభారత కాంగ్రెసు సోషలిస్టుపార్టీయొక్క ప్రధాన కార్యదర్శియగు జయ ప్రకాశ్ నారాయణ్‌గారు ఇండియాప్రభుత్వమువారి ఆజ్ఞనను సరించి ఇంకను పంజాబుజెయిలులోనే ఉంచబడియున్నారు.

వారిని న్యాయస్థానమందు విచారణకుపెట్టవలెనను తీర్మానమునుగురించి లాహోరులో అధికారులవల్ల ఏమియు తెలియుటలేదు. (ఆ. ప్రె)

---

౭౧ ప్రయాణీకుల బండ్లు రద్దు

లాహోరు, ఫిబ్రవరి ౨

బొగ్గుకరువు ఎక్కువగా ఏర్పడినందువల్ల నార్తువెస్టర్న్ రైల్వేలో ౭౧ ప్రయాణీకులబండ్లు ఫిబ్రవరి ౩వ తేదినుండి రద్దుచేయబడుచున్నవని రైల్వేఅధికారులు ప్రకటించినారు—

రెడ్డిహాస్టల్ రజతోత్సవము

పరోక్ష భూరివిరాళము

ఆలంపూరుతాలూకా క్యాతూరు గ్రామము ప్రముఖులగు శ్రీయుత సురవరము రంగారెడ్డిగారు రెడ్డిహాస్టలు మూలనిధికిగాను ౫౦౦ రూపాయీల కర్పూరంలు అనుగ్రహించియున్నారు

సురవరము గ్రామ వంశమువారిని యితర భాగస్థులను ఈ విధముగా విరాళము అనుగ్రహించియున్నారు.

సురవరము ప్రతాపరెడ్డిగారు ౨౦౦ రూ॥ సురవరము నరసింహారెడ్డి శ్రీనివాసరెడ్డిజగన్మోహన రెడ్డిగార్లు ౨౦౦ రూ॥ సురవరము లక్ష్మీకాంత రెడ్డిగారు ౨౦రూ॥ అన్నయు ఇచ్చారులే ఈ విధముగా సురవరము వారు ౧౦౫౦ రూపాయిల భూరివిరాళమును అనుగ్రహించియున్నారు. పైవారలకు ఆహ్వానసమితి, రు తమ గాఢమగు కృతజ్ఞతను తెల్లడించుచున్నారు.

ఈ క్రింది రాష్ట్రీకులు క్రొత్త అధికారులుగా హైదరాబాదు ప్రభుత్వము వారిచే నియోగింపబడినారు

౧ ఫజీజాల్ హాక్ గారు

౨. పీ. జర్ భాష్యం అయ్యంగారు

వీరు అడీషనల్ జడ్జీలుగా పనిచేయుదురు

బరోడామహారాజుగారి క్రొత్త వివాహము

క్రొత్తఢిల్లీ, ఫిబ్రవరి ౨

ఫిబ్రవరి ౧౬వ తేదీన భారతదేశీయ సంస్థానముల స్టేట్ కౌన్సిలులో ప్రవేశపెట్టుటకై వచ్చిన తీర్మానములలో ప్రవేశపెట్టవలెనో నిర్ణయించుటకై శీఘ్రమేయగా తమ సంస్థానమందలి ఏకపత్నీవ్రత శాసనము ఉల్లంఘించిన మహారాజ బరోడాను స్థానాధిపతిని రాజ్యాధికారమునుండి తొలగింపవలెనని శిఫారసు చేసినట్టి జి. యస్. మోతీలాల్ గారి తీర్మానము నసలు యిదవ స్థానము లభించినది

శ్రీమతి కస్తూరిబాయికి గొప్పగుండెపోటు

జనవరి ౩౧వ తేదిన శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారికి గొప్పగుండెపోటు కలిగినట్లును. ఆ మెచాలాపనుండిలను నిస్సత్తువచెందినట్లును బొంబాయి ప్రభుత్వమువారి ఫిబ్రవరి౧వతేదినాటి ప్రకటనలో తెలిపినారు,

---

హరిపూరులో ౭౦ అరెస్టులు

సరిహద్దురాష్ట్రము హరిపూరులో జరిగిన ఘోరాను గురించి ఫిబ్రవరి ౧౦వ తేది వరకు మొత్తము ౭౦ మంది అరెస్టుచేయబడినట్లు తెలియుచున్నది.

ఒకజత ఎద్దుల ధర రూ ౧౧౦౦

గుజరాతు రాష్ట్రంలో ధరలస్థితి

సూరత్ ఫిబ్రవరి౩

జలాల్పూరులోను, బార్డోలిలోను ఎద్దుల, ఆవుల బర్రెలధరలు ప్రతిరోజూ హెచ్చిపోవుచున్నవి. ఒకజత ఎద్దులధర ౭౦౦ల నుండి రూ౧౧౫౦ల వరకు ఉన్నది. ఒక్కొక్క బర్రెయొక్కగాని, ఆవుయొక్కగాని ధర రూ ౧౨౦లనుండి రూ౪౫౦ల వరకు ఉన్నవి.

క్షామమువల్ల బెంగాలు ప్రభుత్వమునకు అయిన ఖర్చు

బెంగాలు ప్రభుత్వమువారు ఇప్పటికిప్పుడు తేల్చుచుండిన లెక్కలనుబట్టి ఆ ప్రభుత్వమువారికి ౧౯౪౩ సం॥లో క్షామమువల్లనింతవరకు రూ ౧౧కోట్ల ౫౦లక్షలు ఖర్చైనట్లు తేలినది, ఇందులో రూ౫కోట్లరూపాయిలు అన్నవస్త్రములను ధర్మముగా నిచ్చుటకై వ్యయము జేయబడినవి. బాధితులకు ఋణములిచ్చుటకై రూ౨కోట్లు వ్యయముచేయబడినవి. వైద్యసౌకర్యముల నొసగుటకై రూ౫౦లక్షలు వ్యయముచేయబడినవి చౌకధరలకు ధాన్యము నమ్ముటవల్ల ప్రభుత్వము వారికి రూ ౪కోట్లు నష్టమైనది.

బెంగాలు గ్రామాలలో సజ్జరొట్టె ప్రచారము

మిలిటరీవారి పని

బెంగాలులో గ్రామాల యందు సైనికాధికారులు సజ్జరొట్టెప్రచారము చేయించుచున్నారు. ఇందుకై ట్రక్కులలో సైనికులు కొందరుసజ్జరొట్టెచేయుటకై కావలసిన సామగ్రులనన్నిటిని తమవెంటబెట్టుకొనిపోయెదరు వారలు అనుకూలమైనచోటుదిగి ఒకరునిప్పుచేసెదరు నిప్పు రాజుకొనుచుండునప్పుడు మరొకరుసజ్జలనుతిరుగలిలో విసరెదరు ఇంకొకరుపిండికలుపుదురు. వేరొకరు ఆ తడిపినపిండినిపిసికి రొట్టెలుగా చేయుదురు వాటి వెంటవెంటనేబంగారు ఛాయవచ్చునట్లు కాల్చెదరు వాటినిఅక్కడచేరియుండిన గ్రామస్థులకురుచిచూచుటకై పంచిపెట్టెదరు,

ఈ క్రొత్తరొట్టెలనువాడుటకు జనులు భయపడుచున్నను నెమ్మదిగా ఈ రొట్టెలు కొన్నిచోట్లలో ప్రచారమునకు వచ్చుచున్నవి.

ప్రజలు వీటిని ఉపయోగించునట్లు చేయుటకై ప్రభుత్వమువారు బియ్యపుకంట్రోలుధరకంటెచాల తక్కువధరకే శేరు ౧కి ౨౺ అణాచొప్పున సజ్జలను అమ్మించుచున్నారు.

సరియైన హిందూస్థానీ భాషలక్షణము

శ్రీమతి సరోజినినాయుడుగారి వివరణ

కాశీ, జనవరి ౨౯

నాగరీప్రచారసభ యొక్క సువర్ణోత్సవమునకు స్వామిభవానిదయాల్ సన్యాసిగారిద్వారా శ్రీమతి సరోజినినాయుడుగారు పంపించినసందేశము ఇట్లున్నది —

"భారతదేశమందు ఇప్పుడున్న ప్రతిరాష్ట్రీయ భాషను పోషించవలసినదియు, ఆభాషలుసహజముగా వృద్ధిజెందుటకు సంపూర్ణమైన అవకాశమునీయవలెననియు నావిశ్వాసము. అవిధముగా ఏ రాష్ట్రీయభాష యొక్క గాని ప్రాముఖ్యమునకు భంగమకలుగకుండ దేశమంతటను సమానముగ ఉపయోగించగల ఒక భాషఉండుట అవసరము.

'సంయుక్తరాష్ట్రమందు మాట్లాడబడుచున్నట్టి సాధారణహిందూస్థానీభాష ఇందుకు చాలా చక్కగా తగియున్నది అయినను దానియంతట పరిణామము పొందుచు ఏర్పడినట్టిభాషలోను కృత్రిమముగా మతద్వేషబుద్ధితో అందులోకి ఇతరశబ్దములను చేర్చి సంస్కృతపదాలనుగాని, అరబ్బీ ఫార్సీపదాలనుగాని తీసివేయుటకు ఎట్టిప్రయత్నముగాని ఉండరాదు.

ఈహిందూస్థానీభాష భిన్నరాష్ట్రముల ప్రజల పరస్పరసంబంధమును కలుపుటకై ఉద్దేశించబడినది. ఇదికేవలం ఈజాతులలో దరిశని ఒక జాతీయజీవనమును నిర్మించుటకు సరస్వతిసమ్మానము పొందజాలరు. ఈ జాతీయభాషలో మత సాక్షి వివాదములు రాజకీయ వివాదములను దానిపెట్టుకొనకూడదు

మళ్లీతుర్కీకి భూకంపపు దెబ్బ

తుర్కీలో ౨౫౦౦౦మంది జనముండు గెరీదెఅను పట్టణము ౫౦సెకండ్లకాలమును బాధించిన భూకంపముచే వినాశితమైనది. ఈ భూకంపపు దెబ్బలు తుర్కీదేశమంతటను కనిపించినవి. గెరీదలో అనేకులు మృతులైరి, గాయపడిరి అనునంతకంటె విశేషసమాచారములు తెలియుటలేదు

హిందూమతమును వదలుటకై హరిజనులకు సలహా

డాక్టర్ అంబేద్కర్‌గారి ఉపన్యాసము

అఖిలభారతదేశపు హరిజనుల జాతుల మహాసభ కాన్పూరులో జరిగినది ఆసభలో తీర్మానాలు చేయుట ముగిసినతర్వాత హరిజనులజాతుల సంఘములవారు సమర్పించుకొనిన సన్మానపత్రమునకు సమాధానమిచ్చు డాక్టర్ అంబేద్కరుగారు ఆజాతివారలకు ఇట్లుసలహానిచ్చిరి:—

"భారతదేశమందు స్వరాజ్యప్రభుత్వముస్థాపితమైనపుడు దేశములోని మూడు పెద్దపార్టీలవారగు హిందువులును, ముసల్మానులును, హరిజనులజాతులవారలును రాజకీయాధికారమును పంచుకొనగలరు.

౨౦౦౦ఏండ్లకుపైగా ఈజాతివార లనుభవించుచున్నబాధలకు కారణములు హిందూధర్మము ప్రధానకారణము. ప్రపంచమతము లన్నిటిలోను వర్ణవిభేదములను అస్పృశ్యతనుపాటించు మతము హిందూమతమొకటియే, సవర్ణహిందువులు హరిజనజాతులవారలపై జరిపెడి అన్యాయములన్నిటికిని ఈమతము అచ్ఛాదనగానున్నది. నేటికిని గ్రామములలో ఈజాతులవారలు ఆత్మగౌరవముతో జీవించజాలకున్నారు,

కాబట్టి వారలు హిందూమతమునువదలిపెట్టి ఇక సెంతమాత్రము అన్యాయములకు తలయొగ్గకూడదని నావిశ్వాసమును మరల తెలుపుచున్నాను."

రేషనుకై పనుగువిజ్ఞప్తి

అహమ్మదాబాదు, జనవరి౩౦

స్వామినారాయణ్ దేవాలయము యొక్క ఏనుగు నేడు ఆహారపదార్థముల రేషనింగునుగురించి ఒక విజ్ఞప్తినితొండముతో ధరించి అహమ్మదాబాదుకలెక్టరుకు సమర్పించెను. దేశముయొక్క యుద్ధప్రయత్నమందు మృగములుకూడ చేయవలసినపని ఉన్నదనియు, యుద్ధమువల్లను కారణముచే ఆహారపదార్థములను పొదుపుగా వాడవలసిన అవసరమువల్లను మృగములజీవనప్రమాణము భంగము కలుగరాదనియు, రేషనుచేయు అధికారులు నోరలేనిమృగములను, ప్రకటవిజ్ఞప్తిని సమర్పించుకొనిన తనను అలక్ష్యముచేయరాదనియు,ఆ విజ్ఞప్తిపత్రమందు తెలుపబడినది

ఈవాదము కలెక్టరుగారికినచ్చి వారు జనానికి ఇచ్చేరేషనులలో ఎక్కువ తగ్గింపుజేయకుండ ఆ విజ్ఞప్తిపెట్టుకొన్న మృగానికి చాలినంత గోధుమపిండి రేషనుఇచ్చేవిషయమై సానుభూతితో ఆలోచించవలెనని ఆహారపదార్థాలకంట్రోలరుకు సిఫారసుచేసిరి.

దేశనాయకులను వదలవలెనని వర్తక నాయకుని సూచన

బొంబాయినగరములో జనవరి౩౧వ తేదిసాయంకాలమున 'భారతీయవణిక్సంఘ' (ఇండియన్‌మర్చంట్స్‌చేంబర్) యొక్క అధ్యక్షుడగు హరిదాస్ మాధవదాస్‌గారు తన అధికారమును విరమించనున్న సందర్భమున ఉపన్యసించుచు ఇట్లుచెప్పిరి. భారతదేశముయొక్క ఆర్థిక స్థితిలోనుండి ప్రాగ్దేశములనుండు పెద్దయుద్ధములను చేయగలమని ప్రభుత్వమువారు తలచుచుండుటచూచి నాకాశ్చర్యము గలుగుచున్నది. సంయుక్తజాతులలో దేనియందును మరిగాని. అట్టివేవియు లేనివట్లు ఒక్కడు సాధారణమైనను కనిపించదు ఇండియావంటి పెద్దజనసంఖ్యగల దేశము ఏ గాని గాంధిమహాత్ముని, పండిత జవహర్లాలు నెహ్రూ మున్నగువట్టివారల నాయకత్వమునులేకుండ ఏవిధముగా పోరాడగలదు?"

మణిబేన్ పటేలు గారి అరెస్టు

బొంబాయి, జనవరి౩౧—

సర్దారు వల్లభ్‌భాయిపటేలుగారి కుమార్తెయగు మణిబేన్ పటేలున్నూ ప్రేమాకంటక్‌కన్యయు ఎట్టిషరతులుగానిలేకుండ జైలునుండి విడుదల చేయబడిరి. (ఆ. ప్రె)

ని. రా. ఆం. మహాసభ గ్రామకమిటీల ఎన్నికలు

(ఓ.వి.)

౨౮-౧-౧౯౪౪. ఉదయం ౧౧గంటలకు బొమ్మకల్లు గ్రామము ఆంధ్రమహాసభ ప్రాథమికసభ్యులు బొమ్మకంటి వెంకటరామయ్యగారి తాత్కాలిక అధ్యక్షతనసమావేశమై యీక్రిందికార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు. గుండపనేనినాగయ్యగారు. కార్యదర్శి. గడ్డ రామకోటిగారు. సభ్యులు — దేవిశెట్టి, జానకిరామయ్య, నున్న. రామచంద్రయ్య, గుడిమళ్ల వెంకయ్యగార్లు.

౨౯-౧-౪౪వ సాయంత్రం ౧౧గంటలకు గొల్లపాడుగ్రామ ఆంధ్రమహాసభ ప్రాథమికసభ్యులు కోనేని వెంకటప్పయ్యగారి తాత్కాలికఅధ్యక్షతన సమావేశమై యీక్రింది కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనిరి. అధ్యక్షులు — కోనేని గురవయ్యగారు. కార్యదర్శి — వందనం నారాయణగారు. సభ్యులు:— వెంపటి సూరయ్య, వెంపటి చిన్నభద్రయ్య కేసారావు కోటయ్యగార్లు

౩౦-౧-౪౪ తేదీ సాయంత్రము ౧౧గంటలకు లక్ష్మీపురం గ్రామ ఆంధ్రమహాసభ ప్రాథమిక సభ్యులు కీలారు నారాయణగారి తాత్కాలిక అధ్యక్షతనసమావేశమై యీక్రిందికార్యవర్గమును ఎన్నుకొనిరి:— అధ్యక్షులు- మల్లెల రామయ్యగారు. కార్యదర్శి- మల్లెల వెంకటేశ్వరరావుగారు. సభ్యులు.— కీలారు పెద్దపుల్లయ్య, మల్లెల సుబ్బయ్య, కీలారు చిన్నపుల్లయ్యగార్లు.

ని. రా. ఆం. మహాసభ వరంగలు జిల్లా కమిటీ

(ఓ.వి.)

౧౮-౮-౧౯౪౩ నాడు నిజాంరాష్ట్రాంధ్రమహాసభ వర్కింగు కమిటీవారిచే కొత్తగా స్థాపింపబడిన వరంగల్లుజిల్లాకమిటీ ఉపనియమావళి (౧౬వ సూ) ప్రకారము యీక్రిందిసభ్యులు వర్కింగు కమిటీసభ్యులుగాని యమింపబడిరి:—

౧ కోదాటి నారాయణరావు ౨ నెల్లుం వెంకట్రామారెడ్డి, ౩ ఏపూరుతిమ్మారెడ్డి, ౪ గంగుసత్యనారాయణ, ౫ పర్చా రంగారావు, ౬ చావా వెంకటకోటయ్యగార్లు.

కేమనింగ్ ప్రచారము

(ఓ.వి.) హనుమకొండ ౨౭-౧-౧౯౪౪ ఫ. ౧౧ఇస్ఫందార్ ౧౩౫౩ ఫ. నాటి సాయంత్రము ౫గంటలకు వరంగల్ విద్యార్థి యూనియన్ కార్యాలయమందు (చౌరస్తా, హనుమకొండ) ఏ. ఆర్. పి. చీఫ్ ఇన్స్ట్రక్టర్ మహాబుద్ధీన్ గారు 'కేమనింగ్'ను గూర్చి ఉపన్యసించినారు ఏ.ఆర్.పి. కంట్రోలరు, తాలుక్దారుగారలు గూడ నుండిరి ఎక్కువసంఖ్యలో విద్యార్థులు పాల్గొనిరి. సమావేశము కరతాళధ్వనులతో ముగిసెను.

ఓరుగల్లు బట్టలవర్తక సంఘము

(ఓ.వి.) వరంగల్లు, ౨౬-౧-౧౯౪౪

పైసంఘమునేడు సమావేశమై ఈక్రిందితీర్మానాల నామోదించినది

నానాటికి ఓరుగల్లు ఆహారసమస్య విషమించుచున్నది. ప్రస్తుతము సర్కారువారు రైసెన్సులిచ్చి దుకాణముల ద్వారా సప్లయి చేయించుచున్న ధాన్యము అందరికీ రీతిగా అందుబాటులోలేదు. అంతేగాక మధ్యతరగతి కుటుంబములకు చెందిన ప్రజలు చెప్పుకొనుటకు కూడా యిష్టపడక, ఉపవాసములు చేయుచున్నారు కాన సర్కారువారు వెంటనే ధాన్యము అందరికిఅందుబాటులోనుండునట్లు ఉచితచర్యను సత్వరముగ గైకొని, గుడ్డివ్యాలతో జీవనము గడుపుచున్న బీదల, అధనికల యీ కష్టములనుండి తొలగించమని ప్రార్థించుచున్నారు.

కొన్నవైలాకమీమనరుకు ఓరుగల్లు బట్టవర్తకుల కష్టములు వెంక దీర్ఘమగురేఖలో విన్నవించుకొనుటకును, ప్రతిసంవత్సరము జనవరి నుండి ఏప్రెల్ వరకు బట్టలఅమ్మకమునకు సీజను (Season) అగుటచే, సేలింగువల్లక్లిన యిబ్బందులు వెంటనే తొలగించమని కోరుటకును తీర్మానించనైనది

౫౦౦౦౦జనములుగల ఓరుగల్లులో యొకమున్సిపాలిటీ అవసరమునుగూర్చి ఒకమహజరును సర్కారువారికి పంపుటకు తీర్మానించనైనది.

దహగాములో జొన్నల బియ్యం కరువు

(ఓ.వి.)

దహగాము గ్రామము ఆదిలాబాదుజిల్లా సిర్పూరు తాలూకాలోచేరినది. ఇక్కడ దహంగళ వారంతాంగడి వీధిలోను ఏ దుకాణాల క్రిందతనాఖీలనుండి కంట్రోలు గిరు నావరు గారు వచ్చి దూకాణాలకి జొన్నలు ౨ శేర్లు బియ్యం౧ శేర్లు, బెల్లం౩శేర్లు లెక్కన విక్రయించుదని కర్తకులకు తెలిపి ఆ దినంయిప్పించి వెళ్లిపోయినారు. తరువాత యిచ్చట జొన్నలుబియ్యం దొరుకుటలేదు, బజారుకువచ్చుటలేదు, కూలీలు, బీదలు పైకంతీసుకొనిప్రతిదుకాణములో జొన్నలుబియ్యం వున్నావా అని అడుగగా ఒక్కవిత్తు చిక్కుటలేదు. అంతకుముందు ఇక్కడ అంగడిదినం సుమారు ఒక్కవందబస్తాల ధాన్యం వచ్చుచుండెను. ప్రస్తుతము ఒక్కటిరెండుబస్తాలుకూడ వచ్చుటలేదు.

అచ్చంపేట తాలూకాలో తిండికరువు

(ఒక విలేఖరి) ౨౩-౮-౧౯౪౪ ఫ

అచ్చంపేటతాలూకాలో మున్ననూరు,అందాబాదమున్నగు గ్రామాలలో ఈ ఏసంవు నాసవంట ౬ లేవు వద్దుపండవు. పూర్వము అచ్చంపేటనుంచి వచ్చుచుండినబియ్యము ఇపుడువచ్చుటలేదు. ఇక్కడను తెరియాజ్వరములు ఎక్కువ దానికి తగినఔషధములు దొరకచుండుటలేదు. ఇక్కడిరైతులు అచ్చంపేట గోదాములనుండి తమకు తిండిధాన్యమును పంపించవలెనని సర్కారువారిని ప్రార్థించుచున్నారు.

అల్లీనగరంలో లెనిన్ దినము

(ఓ.వి.) ౨౧-౧-౪౪

అల్లీనగరంగ్రామం మధిరకు రమైల్ల దూరంలో కలదు అక్కడ ఒకబాలసంఘముంది. ౫౦మంది సభ్యులు కలరు ౪౦మందిబాలురు, ౧౦మందిబాలికలుకలరు ౨౧-౧ ౪౪తేదిన లెనిన్ దినోత్సవం జరిపారు పూరంతాలికిగ నగరసంకీర్తనచేశారు. యిల్లిల్లికిగి ఉమ్మానికలం లెనిన్ దేవుంపు నమాటచేశారు. నగరసంకీర్తనప్పుడు ఒకపక్క బెల్లపుముక్కలిస్తు కొన్ని పూరంతాలికిగి ఎవరికముక్కనా కూడ కాలనున్నారు. దానిఆమ్మవచ్చినపావలాలెక్కడే ఫండుంపగాను ఇచుకట్టారు

ని. రా. ఆం. మ.

గ్రామసమితి కార్యవర్గపు ఎన్నిక

ది౨౯-౧-౪౪తారీఖున మధిర తాలూకా మర్లపాడు గ్రామ ఆంధ్రమహాసభ ప్రాథమికసభ్యులు శ్రీయుత సూరంశెట్టివీరయ్యగారిఅధ్యక్షతన సమావేశమై యీక్రింది కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

శ్రీయుత గొలమురామకేశ్వరరెడ్డిగారుఅధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డిగారు కార్యదర్శి, రామిశెట్టి బసవయ్య, బోనకినారాయణరెడ్డి,తల్లపురెడ్డికోటిరెడ్డిగార్లు సభ్యులు.

౧౨౫౦. కాలంమునసియుండు రైలు గేటు

జిల్లామహబూబునగరములోచేరిన రైల్వేస్టేషను పాడునగరము సమీపమున (ఫర్లాంగు దూరమున) నూతనము గార్డు గేటును కటుపు గేటుగా మార్చినారు. ఈగేటు అన్ని గేటులవలె గాక, సాయంత్రము రేపటిగంటలకు మూసుబడి ఉదయము రేపటిగంటలకు తెరచబడుచు ఉన్నదిచే బాటసారులు యి తక్షీణకాలము రైలుబాట కిరు పక్కల ఆగి గమ్యస్థానములకు చేరవలసిన సమయాలకు చేరలేక నష్టపడుచున్నారు. పాడునగరము యీ ప్రాంతమున గొప్ప వ్యాపారస్థలమగుటచే యీ బాట పజలకు నిమిష నిమిషమునకు అవసరమగుచున్నది. అన్ని గేటులవున్నట్లుగా యీ గేటుకేల ప్రసాదింపబడదో బురూహ్యము.

(ఒకరు)

గోలకొండగ్రంథాలయము

దేవర్షి నారదుడు.

కర్త స్వర్గీయభాగవతము సీతారామశర్మగారు తత్వబోధినీ గ్రంథమాల (మెదకు) చతుర్థ కుసుమము, పుటలు ౫౫, వెల ౦-౧౨-౦ లు.

ఇది హిందీభాషనుండి యనువదింపబడినది. హిందీ భాషయందు నారదునిజీవితవిషయములు నాలుగు భాగములలో వర్ణింపబడినవి. ఈ గ్రంథమునందు మొదటిభాగముమాత్రమే ముద్రితమయినది.

శ్రీసీతారామశర్మగారు నాలుగు భాగములను తెలుగులో రచించియుండిరి. ఇతలో వారికి స్వర్గస్థులైరి. శ్రీశర్మగారి మిత్రులు దీనిని ప్రకటించి స్వర్గస్థులయిన యొక తమభక్తిప్రేమను వెల్లడించియున్నారు, మిగతామూడు భాగములను ప్రకటింపనున్నారని తెలిసికొని సంతోషించుచున్నాము.

హిందువులలో నారదమహర్షి పేరు వినని వా రుండరు, అయినను ఆ మహాముని పుట్టుపూర్వోత్తరములను పూర్తిగ తెలిసినవారెక్కడ నుందురో యుండరు అట్టివారికి గ్రంథము తోడ్పడుచు నుపకరింపగలదు.

నారదుడనుపదమున కర్థమేమి? నారదుడు ఒక్కడా? లేక ఆపేరుగలవారు అనేకులున్నారు? నారదునిగురించి ఎట్టికథలు ఏయే పురాణములలోనున్నవి? వారి కవిత్వమేమి? నారదుని కలహాకారిత్వ రహస్యమేమి? నారదుని పాండిత్యము ఎట్టిది? రామాయణభాగవతాది గ్రంథములందెందరచనలలో నారదుని యాచార్యత్వము ఎంతవరకు ఉన్నది-వాత్సల్య మహత్వమాయములు, సవర్ణతలో ప్రమాణపూర్వకముగ ఇందు చర్చింపబడినవి ఇందువిషయము విమర్శనాశక్తి యేర్పడుటకు సాధకమైయున్నది. తెలిసికొనవలసిన విషయము లన్నియు అనేకాధ్యాయములలో చక్కగ వివరింపబడినవి- భాష సరళముగ, సులభముగ నున్నది-

శ్రీ రా మ గీ త

రచయిత అల్లూరి రాజేశ్వరకవి పరిటాల, ప్రకాశకులు ఇటికెల శేషగిరి రాజేశ్వరరావుగారు, వకీలు, ఖమ్మమునుమెట్టు, తెలియదు-పుటలు ౨౮

ఇందు మొదటిరెండుపుటలలో సంస్కృతమూలము గలదు. తరువాతరెండుపుటలలో సంస్కృతమునకు సరియైన భాషాంతరీకరణముగా రాజేశ్వరకవి తెలుగులోన ద్విపదలో రచించియున్నారు. సంస్కృతభాగము అధ్యాత్మరామాయణములోనిది-ఉత్తరకాండలోనిదగు ...

సీతాపహారణము తరువాత లక్ష్మణుడు శ్రీరాముని జ్ఞానోపదేశము నొసంగుమని ప్రార్థించగా, రాముడుచేసిన యుపదేశమే యీ గ్రంథమందలి విషయము- పరతత్వబోధకము ను వేదసార సంగ్రహమును యొప్పుచున్నది, పారాయణమునకు మూలమును, విషయగ్రహణమునకు తెలుపు వ్యవధయు జిజ్ఞాసువులకు నుపకరించును- తెలుగు భాగము సుగమముగను, రమణీయముగను ఉన్నది-

సర్కారుగోదాములకు చేర్చేబండ్లపై టోలుపన్ను, చెల్లించవలెనా?

అధికారులకు రైతుల మొఱ

ఇతి ఇష్టందారుతేన భువనగిరి తాలూకాలోని వివిధగ్రామాలవారు దాదాపు ఆరువైమంది రైతులు సంతకములు చేసి భువనగిరి తహశీల్దారుగారికి స్వయముగ తీసుకవెళ్లి ఇచ్చినదరఖాస్తునందు ఈ విధముగ తెలుపుకోబడినది.

మేము ప్రభుత్వగోదాములకు గ్రామాలనుండి ప్రభుత్వధాన్యము తెచ్చుచుండగ టోలుట్యాక్సు వాండ్లు బండికొక్కంటికి రెండేసిఅణాలు వసూలు చేయుచున్నారు ఇట్లు మానుండివసూలు చేయుట ప్రాంతీయ శాసనములోని (౧౧) వదఫాలోని ౧౨, ౧౪, ౧౫ సూత్రములకు విరుద్ధముగ అక్రమముగ నున్నది. మాధాన్యమునకు సరియైనధరలు మాకు దొరుకుటలేదు దానిపైటోలుట్యాక్సువాండ్లు మమ్మ దోపిడీ చేయుచున్నారు. కావున ప్రభుత్వగోదాములకు ధాన్యములతెచ్చుబండ్లపై టోలుటాక్సు తీసికొనకుండునట్లు టోల్ట్యాక్సు ముస్తాజరులకు ఆజ్ఞాపించవలసినదని ప్రార్థించుచున్నాము."

ఇట్లు, భువనగిరి తాలూకాలోని రైతులుఆరువైమంది రైతులు సంతకములు చేసి పెట్టుకొనిరి. దాని పైగ తహశీల్ దారు గారు దఫాలోని సూత్రములను బాగుగ చూచి మీరుపన్ను ఇచ్చుకోవలసినదే గాని ఇదిప్రభుత్వముగల్ల సర్కారీగోదాములోవచ్చినదని ఆనుపరియోబగుదు కాన దరఖాస్తుదు నామంజూరు చేయుచున్నానని తీర్పువ్రాసినారు.

౧౨ఇష్టందారుతేది జనగాము తాలూకా స్వంతమునకు జమాకిరాతిరాగ చెప్పుకొని దరఖాస్తుగాని దానిపై వంకరపైనపంతకము జేసి తీర్కొనివెళ్ళ గ్రామసేల్లా అధికారి గారు కొల్ల పోగా రైతులు తహశీల్దారు గారికి ధరఖాస్తు పెట్టుకొని దానిపైనాయ ఆలోచించబడునని వ్రాసిరి ఈ విధముగ రెండు తాలూకాల రైతులదరఖాస్తు పెట్టుకొని న్యాయము గాదించునసికొంగ నిగారితిసుబడనే ఎవరైతే అధికారులైన న్యాయమును గాదింపగలరు అని యాచించుచున్నారు.

ధరలకంట్రోలులో ధాన్యేతర వస్తువు లనేకములు చేరుట

జనవరి ౧౫వ తేదినాటి ఇండియాగజెట్టులో జేబి వి డేశీ సద్దములు, ఆయుధములు వాటిమందులు, రేజర్ బ్లేడులు, ఫౌంటెన్ పెనులు, చీట్లపేకలు, టెన్నిస్ బంతులు, పింగ్ పాంగ్ బంతులు మున్నగు వస్తువులకెల్లరధరలు ఎంతధరకంటెమించి అమ్మబడరాదో ఆజ్ఞచేయుబడినవి.

మసాలాద్రవ్యములలో వాయిదా జట్టీబేరములు నిషేధింపబడినవి. కొబ్బరి వ్యాపారములో కూడ వాయిదాబేరములు నిషేధించబడినవి. విదేశాలకు ఎగుమతిచేయబడుటకై అమ్మబడుసరకులకు ఈ నిర్బంధములువర్తించవని తెలుపబడినది.

ఇండియాస్వాతంత్ర్యానికై బ్రిటనులో ప్రచారము

భారతదేశమునకు స్వాతంత్ర్యము నీయండి అనియు, ఈదేశములోని రాజకీయఖైదీలను వదలండి అనియు, క్షామమును తొలగించండిఅనియు, దేశములోని రాజకీయ ప్రతిష్టంభనమును అంతమొందించుటకై మరియు ఇండియాతో ఒక పరిష్కారమును కుదుర్చుకొనుటకై రాయబారములను జరుపండి అనియు బ్రిటనులో ప్రజలయందు ప్రచారము చేయుటకై లండననగరములోని 'ఇండియా లీగు' వారు ఏర్పాటుచేసిన "ఇండియావారము"నకు సంబంధించిన ఉత్సవము జనవరి ౩౦వ తేదిన ముగిసినది. ఈవారములో ఆదేశమంతటను భారతీయ స్వాతంత్ర్య దినోత్సవసభ లనేకములు బ్రిటనుదేశమంతటను జరిగినవి. జనవరి ౩౦వ తేదిన లండనులో కెంట్ గార్డనులో నెస్టతుంచు థియేటర్ లో జరిగినసభ లేబరిపార్టీ కార్యదర్శియగు జేమ్సు మిడిల్ టన్ గారి అధ్యక్షతన చాల విజయవంతముగా జరిగినది.

ఆంధ్ర బిల్హణీయము ప్రదానము

(ఓ. వి.) వనపర్తి

శ్రీబిల్హణకృతవిక్రమాంకదేవ చరితమును వనపర్తిసంస్థాన వాస్తవ్యులగు శ్రీకప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారును శ్రీమాదిరాజు విశ్వనాథరావుగారును గలిసి పద్యకావ్యముగా యాంధ్రీకరించియున్నారు. మాల్యత (౧౫) సర్గలకావ్యము వీరు రచించినగనుక ప్రతి యుపన్యాసము కవ్యము ప్రత్యేకగ్రంథ మగునని పలువురు పండితులు సదభిప్రాయము నొసంగియున్నారు

వీరికి దిరుపతిలోగల శ్రీవేంకటేశ్వరాంధ్రసాహిత్యపరిషత్తు, కవితాసమితి, శ్రీవేంకటేశ్వర సంస్కృత కళాశాల ప్రాచీనవిద్యార్థి సంఘమువారు గలిసి "ఆంధ్రబిల్హణ" అను బిరుదమును సన్మానములతో నొసంగినారు. ఆస్థానసభకు శ్రీమానవల్లి రామకృష్ణకవి ఎం. ఏ. గారధ్యక్షులుగానుండిరి. వీరు రచించిన యాంధ్రవిక్రమాంక దేవచరితము నుండి కొంతభాగము జదివి వినిపించినారు.

వీరి సన్మానమునకై వనపర్తి సంస్థానమునందున్న ద్యోగస్థులు న్యాయవాదులును గలిసి వనపర్తిలో గల క్లబు బంగ్లాలో సభజరిపినారు. ఆస్థానసభకు కొల్లాపురం సంస్థానము హెడుమాస్టరు గారగు శ్రీరాజవేమూరి రామకృష్ణారావుగారు రాధ్యక్షులుగా నెన్నుకొనబడిరి సభ జయప్రదముగా జరిగి యీకవులయొక్కయు కవులురచించిన కృతియొక్కయు శ్లాఘతో ముగిసినది

బార్డొలాయిగారి విడుదల ఆవెంటనే దిగ్బంధనము

గౌహాతి, జనవరి ౨౫:— ఆస్సాములోకాంగ్రెసు మంత్రివర్గమునప్రధానిగ నుండిన గోపీనాథ్ బార్డొలాయిగారిని ౧౯౪౨ ఆగస్టు నెలలోనే ఆరెస్టుచేసియుండిరి గదా! వారినిన్న అనారోగ్యమును కారణమునవిడచిపెట్టిరి. కాని వారు జెయిలు గేటువద్దకు రాగానే వారికి గౌహాతిమునిసిపాలిటీ ప్రదేశము దాటిపోరాదను అజ్ఞనుఅంద జేసిరి.

(యు.ప్రె.)

భారతదేశ స్వాతంత్ర్య సమస్య యుద్ధాశయములకు పరీక్ష

'ఇండియన్ టీయర్స్ అండ్ లాఫ్టర్స్' అను పత్రికలో శీర్షయుటాముఅను వారి వ్యాసము ప్రకటితమైనది. అవ్యాసములో కొన్ని భాగములపాఠమును ఇక్కడ తెలిపెదము.

స్వాతంత్ర్యము అనునది యూరపీయ వేషములో గాని భారతీయ వేషములో గాని లేదు. "అది మానవుల హృదయములలో నివసించును. అది మనస్సునకుమాత్రమే గోచరమగును. ఆంగ్లేయులు స్వతంత్రులుగనుండుటకై పోరాడుచున్నారు. అదే సమయమున వారు స్వతంత్రులైయుండుటకొరకే పోరాడుచున్న భారతీయులతో పోరాడుచున్నారు. స్వాతంత్ర్యముకొఱకై చేయుచున్న యీ యుద్ధములో స్వతంత్రులుగ నుండుటకై పోరాడుచున్న ఆంగ్లేయులకు తోడ్పడగల్గుటకే భారతీయులు పోరాడుచున్నారు

భారతదేశములో ఎవరుగాని నాలుగురకముల స్వాతంత్ర్యములనుగురించి చర్చించుటలేదు, వాటి ప్రసంగముకూడ వినపడదు. మొదటియుద్ధములో గెలుచుట, తర్వాత మొదదులను ఉపయోగించుట అను మాట కొంచెము వికారముగా లేదా?

ప్రతివాడును తన తెలివిని ఉపయోగించి, స్వాతంత్ర్యముయొక్కయు, విప్లవకారుల యొక్కయు పక్షమునవనిలచి, అభివృద్ధి ప్రతిఘటనకు చెందిన అభిమానముగాని భయముగాని లేకుండ పోరాడుట విధి. కొందరు అమెరికను సంపాదకులు రెంటిని నిలిపివేయజూతురు. కాని బ్రిటిషు సామ్రాజ్యమును రద్దుచేయనని ప్రతిజ్ఞతో వృద్ధభటుడొకడు మరణాంతమువరకు అధికారమందు శక్తివిశ్వాసములతోనున్నాడు ఆయనను నిందించవలను. ఎప్పుడును భగవంతుడు తనపక్షమునసే ఉండుననునమ్మవలను, జాగ్రత్త! భారతీయులనుచ, చైనీయులనుచు జన్మహక్కునదానితోకూడకలుపుకొని తనవున్న దానిని వదలుకొనవని అప్పుడుభటుడు చెప్పినపుడు, అమెరికనులను, రష్యావారలను బ్రిటిషుసామ్రాజ్యముకొఱకే పోరాడ సిద్ధపడినపుడు, మనము 'తథాస్తు'అని ఒప్పుకొనవలసినదేనా?

ఈయుద్ధము జర్మనీకిని ఇంగ్లాండుకును మాత్రమే జరుగుచున్న చిన్నయుద్ధమైనచో నేనుపూర్తిగా ఊరకుండవచ్చును. గెలిచినవాడు తనవున్నదానిని ఉంచుకొనుగాక, తన సామంతరాజ్యములను కుదువపెట్టుగాక. సామంతరాజ్యములకు అదిఇష్టము లేనిచో ఆవిషయమునుగురించిమరొకయుద్ధములో పరిష్కారము చేసికొనవచ్చును—కాని ఇదివరలో ఇద్దరివరకే జరుగుచున్న యుద్ధముకాదు. ఇతరజనులుకూడ దీనిలోచేరియున్నారు. బ్రిటిషు సామ్రాజ్యమును ఏలుచునేయుండగలనని బ్రిటిషు ప్రధాని చెప్పినపుడు, చైనీయులకు హాంగుకాంగు, భారతీయులకు ఇండియా, డచ్చివారికి జావా స్మరణకు రాగలవు.

చర్చిల్ గారు ౧౯౪౩ మార్చి ౨౧వ తేదీన బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో బ్రిటిషు సామ్రాజ్య భవిష్యత్తునుగురించి చర్చించుచు 'బ్రిటిషు కాలనీలపరిపాలనము పూర్తిగా బ్రిటనుయొక్క బాధ్యతగానుండవలసినదేయని ప్రభుత్వమువారి విశ్వాసము'అని చెప్పినారు. అనగా, భారతదేశమును, బర్మాను, మలయాను, స్ట్రెయిట్సు సెటిల్మెంటును, హాంగుకాంగును, సిలోనును, ఇతర సామంతరాజ్యములనువదలబోవుటలేదని చర్చిల్ గారి అభిప్రాయమని తేటపడినది. కాబట్టిదీనికితగినట్లు న్యాయముగా ఉండవలెనన్నచో ఇతరసామ్రాజ్యములవారలు తమసామంతరాజ్యములను వదలకుండ ఉంచుకొనువిషయమున ఆక్షేపణయుండరాదు. అప్పటికి మైనదనగా ఆసియాలో తెల్లవారల సామ్రాజ్యాధికారమును పునరుద్ధరించినట్లుయినది.

చర్చిల్ గారు ఆసియాను మరచినారనుకొనుట పొరపాటు— ఆసియా ఒకవరస రాజ్యములవర్గము మమాటను వారున్న ప్పటికిని మనుచరు—మనము రద్దు చేయుచున్నది బ్రిటిషుసామ్రాజ్యమే గాక సగము స్వతంత్రమై, సగము దాస్యమందున్న ప్రపంచమందలి సామ్రాజ్యపద్ధతినే మనము రద్దుజేయుచున్నాము.

౧౯౪౦—౪౧ సం॥లో భారతదేశ విషయములో చర్చిల్ గారి వైఖరినిగురించిన ఈక్రింది వాక్యములను చదివినతర్వాత ఎవరికిగాని క్రిప్సుగారు ఏమి అపజయముగాంచిరో తెలియకుండ ఉండజాలదు. ౧౯౪౦ జనవరిలో చర్చిల్ గారు "ఎప్పుడో ఒకప్పుడు మీరు గాంధిని, భారతదేశపు కాంగ్రెసును వారలెంచుకొని ఉన్నారో దానినంతటినికూడ అణచివేయవలసియుందురు" అని చెప్పిరి. భారతదేశానికి వర్తింపజేసిన అట్లాంటికు చార్టరు సంబంధమైన సూత్రమిదియే. సైమను సంఘ విచారణకాలమందును, దానితరువాతను భారతీయనాయకులతో గాయబారముల చేయుట సామ్రాజ్య గౌరవమునకును, సామ్రాజ్యోద్యోగుల గౌరవమునకును హానికరమైనదని వారు అందరికంటె కఠినముగా ఘోషించియుండిరి.

"మనము ఇండియాలో ఎవరితో ఒప్పుకొనలేము. ఆట్టివారలకు మితిమీరిన ప్రాముఖ్యమునొసగుచు, ఈసమస్యలనన్నిటిని పరిష్కరించు విషయమున ఇండియాలో బ్రిటిషుప్రభుత్వముయొక్క ప్రతిష్ఠను బలమును భంగపరచుచున్నాము." అని వారు ౧౯౩౧ మార్చి నెలలో తెలిపిరి. "ఆ శాంత్యను చాలాక్రూరమైన, కొద్దిమందిపలుకుబడిగల భారతీయరాజకీయవాదులకు వశపరచుట అభివృద్ధికి భంగకరమైనది. అది పిరికిచర్య, విధిత్యాగము, అగౌరవచర్యయగును. దానివల్ల బ్రిటనుకు నైతికముగ అవమానము కలుగును. దానివల్ల మానవచరిత్రలో బ్రిటిషుసామ్రాజ్యము వీర్యవంతమైన, దయాపూర్ణమైన శక్తియను ప్రఖ్యాతినిసమాప్తి చేసినట్లగును." అని వారు ౧౯౩౧ ఫిబ్రవరినెలలో చెప్పిరి.

అమెరికా సంయుక్తరాజ్యము ప్రొటెస్టాంటులు, కాథలిక్కులు అను క్రైస్తవమతశాఖలను, యూదులను, న్యాడీలరులు, ఆన్టిన్యూడీలరులు, రిపబ్లికనులు, డెమొక్రాటులు, కమ్యూనిస్టులు, సోషలిస్టులు అను రాజకీయమతభేదములు ఉన్ననియును, జెర్సీనగరమందు యూదులు, ఇటాలీయులు, గ్రీకులు, ఐరిష్ జాతీయులు ఒక వీధులలో కలిసిఉందురనియు భారతీయులకు తెలిపినచో, భారతీయులు అమెరికాసంయుక్తరాజ్యమందలి ఈవిభేదములను విడదీయజాలమని నిరాశ చెందగలరు. అయినను భారతదేశమందు హిందువులును, ముసల్మానులును ఒక వీధులలో నివాసములు చేయుచు, బ్రూక్లినులో ఇటాలీయులు, ఐరిషు జాతీయులు కలిసిఉండువంతకంటె ఎక్కువగా కొన్నును అంతమాత్రమైనను ఒద్దికతో జీవించుచున్నారు. ఇంతకంటె ముఖ్యవిషయమేమనగా, వారందరును స్వదేశస్వాతంత్ర్యవిషయమున ఏకాభిప్రాయముకలిగి యున్నారు.

కొందరు అమెరికనులు ఇంగ్లాండుదేశము తన ౧౩ కాలనీలకు స్వాతంత్ర్యమిచ్చుటయు ఇండియాకు స్వాతంత్ర్యమిచ్చుటయు ఒక్కటే కావనిభావించవచ్చును. టాంపెయిన్ గారి వచనములు ప్రజాస్వామికపద్ధతికి మూలప్రమాణముగ భావించబడును. ఆవచనములే నెహ్రూగారిచేత అవసరవచనములుగను, మన యుద్ధ ప్రయత్నములకు ప్రోత్సాహముగను ఎంచబడుచున్నవి. నేను అమెరికన్ జాతీయుడనుకాను, నాకాభేదము తెలియును నాకు జార్జివాషింగ్టను గారు గాంధి, నెహ్రూ గారలే; బ్రిటిషువారిలో ఆంత బ్రిటిషువారేనావలె.

తమస్వాతంత్ర్యమునకై పోరాడుచున్న భారతీయులకు తమస్వాతంత్ర్యమునకై చాటుచేసి పోరాడుచున్న ఫ్రెంచివారలతో భేదమేమియో నాకు తెలియుటలేదు. కాంగ్రెసు నాయకులు ప్రజలను అల్లరులకుపురికొల్పి విధ్వంసకార్యములు జరుగునట్లు చేయుమాటలను మాట్లాడియు, క్రియలను చేసియు దోషులైనారని ఇండియా ప్రభుత్వము వారు ఒక శ్వేతపత్రమందు ప్రకటించినారు. ఇండియా తూర్పుభాగమున రెండు పెద్ద రైలుబాటలు ధ్వంసములైనవనినారు. పారిస్ నుండి ఒల్లేయను, పారిస్ నుండిలయన్సుకును పోవు రైలుబాటలు విధ్వంసములైనచో అమెరికాలోనిపత్రికలు ఆపనిచేసిన ధీరులను ఎంతగాపొగడియుండెడివో కదా!

క్రిప్సుగారు వచ్చి సాధించినదంతయు పాకిస్తాన్ భావమును ఇంగ్లీషు అధికారులు ఆశీర్వదించుటయు భారతదేశమందు మతకలహముల విభేదములకు బీజములు నాటుటయు అయియున్నది. క్రిప్సుగారు వచ్చిపోయినతర్వాత మళ్లీ యీ యుద్ధభారమును పంచుకొనిఅని అడిగినను ప్రయోజనములేకపోయెను. కాంగ్రెసుకున్న, భారతీయప్రజలకును అసంతృప్తి కలుగసాగెను. భారతీయులు ఉద్యమమునకు పూనుకొనసాగెను. వారల యుద్ధాభిమానముకూడ తగ్గసాగెను. అప్పటికే ఇంగ్లీషువారి పాలకులు నాశనమునేయుండిరి. భారతీయులకు ఏమి చేయవలెనెదరు. రాళ్ళను విసరి, ప్రార్థనలను చేయుదురా?

ఆంగ్లేయులు తమవద్దనే బలమున్నదని కాంగ్రెసు తిరుగుబాటునణచిచూపి, తామే ఇంకను ప్రభువులమని స్వయంసంతృప్తులై ప్రపంచముచేత కూడ ఒప్పించిరి. తర్వాత ౧౯౪౨ ఆగష్టులో జెయిళ్లపాలైయుండిన భారతీయనాయకులు స్పష్టముగా కోరినతర్వాత కూడ, రాజకీయ సమస్యను పరిష్కరించుటకు కాంగ్రెసునాయకులు ఇతర నాయకులు వీరలతో కలిసిమాట్లాడుటకు అనుకూలమియ్యలేదు. ఇంగ్లీషువారి ఈ అవివేకభావమును నేనుక్షమించజాలను. భారతీయులు వారిలో నాకు సమాధానపరచరైరి— అను అద్దుపుల్ల మాట నాకు బోధపడదు. భారతీయ నాయకులందరు ఒకరి మనోగతభావములు మరొకరికి తెలియుటకు వారలు వేర్వేరు జెయిళ్లలో నుంచుట అంతకమే. గాంధిమేనేకాదు.

నేడీయుద్ధములో సామ్రాజ్యమా, లేక స్వాతంత్ర్యమా— ఈ రెండే సమస్యలు. ఇపుడు ఇద్దరు ప్రపంచ నాయకులున్నారు. చియాంగ్ కైషేక్ గారు ఒకరు. వారికిదేశాభిమానమే చాలును. రెండవవారు చర్చిల్ గారు. వీరికి దేశాభిమానము చాలదు అనేకచనగలప్రతినాయకుని ఈరెంటిలో ఏదైననొకదానిని నిర్ణయించుకొనవలసినదే. అధికారతృష్ణాప్రధానములైన యూరోపియను రాజకీయములను, నీతియే ప్రధానములైన ఆసియాఖండ సంప్రదాయములను పోల్చజాలదు.

జాకాటి. స్లైటకర్ గారి "వుయూకెనాట్ యుస్కేప్ హిస్టరీ" అను గ్రంథములో ఈక్రింది శేషమున్నది.

"మంత్రివర్గము కొఱకు అనేని (చర్చిల్ గారిని తెలుపుటకే ర్యాగ్రాకొనుట్లు చేయుటకు నిశ్చయించిరి. ఆ సమావేశమునుండిన ఒకయుత్తరువాత చెప్పినట్లుగా, "హిట్లరుకుమరిపించినతర్వాత ఒకనిర్ణీత మైనసమయములో ఇండియాకు స్వాతంత్ర్యపత్రమును ఇవ్వనన్నంతవరకు నేను ఉండబోనని" అనుమెరీ గారుమాచనచేసి మరిచెరు.

ప్రభుత్వమందలి తక్కినసభ్యులు అభిప్రాయమును బహిరంగముపరచుటకుసిద్ధపడిరి. వారిలో మాట్లాడగలిగినవారు ఉండగానే చర్చిల్ గారు క్షతగాత్రమైనసింహమువలె గర్జించిరి: 'వెంటనే తలిదండ్రులు' నిజముగానే ఒకసింహము వచ్చి పడినట్లుగా, అందరును లేచిపోయిరి, మళ్లీ ఆ విషయమును ఎవరునెత్తలేదు.

ఇంతమంది వారు అందరికిని సమావేశమైన యుద్ధములో అభిప్రాయభేదములనుంచుకొనగలుగవలెను. నేనుగాకున్నా రేపైనను ప్రతిపురుషుడును, స్త్రీయును మనము స్వాతంత్ర్యముకొఱకై పోరాడుచున్నామో లేక, సామ్రాజ్యముకొఱకై పోరాడుచున్నామో తమలోతాము నిర్ణయించుకొనవలెను. ఏలయనగా ఆ రెంటికి పొత్తుకుదరదు రెండును తప్పక కూడవలెను.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా ౬ కల్దారు
విడి ప్రతిక ౦-౧-౩
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominionns

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 7 | P blished on every Monday and Thursday· Hyderabad· Dn· | 7—2—1944

ఆంధ్రమహాసభ

కార్యకారిణీ సభ

సమావేశము

తెఫనవర్తి శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారి అధ్యక్షతలో కార్యకారిణీసభ సమావేశము జరిగెను. ఈ దిగువ తీర్మానములు అంగీకరింప బడినవి.

ఆహారసమస్య సందర్భమున సిద్ధముచేయబడి, మెమొరాండము గూర్చి చర్చింపబడి మరికొన్ని కొత్త వివరములు చేర్చుటకు అంగీకరింపబడెను.

ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక, కార్యకారిణీసభా సంయుక్త సమావేశమునందు (౨౩)వ జనవరీ ౧౯౪౪న అంగీకరింపబడిన ఉపాయములను అంగీకరించుచు, రికార్డుచేయబడినది.

సమిష్టినర్గము కొరకు ఈ గువసభ్యులను పంపుటకు నిర్ణయించిరి.

శ్రీయుతులు కొండా వెంకట రంగారెడ్డి మందుముల రామచంద్రరావు మా హనుమంతరావు మందుముల నరసింగరావు— బూర్గుల రామకృష్ణారావు రావి నారాయణరెడ్డి డాక్టరు చెన్నారెడ్డి గార్లు

౧౧వ మహాసభ సందర్భమున మెదకుజిల్లా కమిటీ మార్పుచేయబడి, ఆజిల్లాకమిటీయు ఇతరజిల్లాల కమిటీల వివరములు చర్చింపబడి ఒకానొక అభిప్రాయముతో ఆంధ్రమహాసభ ప్రస్తుతము జరుపుట ఉచితముకాదని నిర్ణయింపబడినది.

తీర్మానము అంగీకరించబడినతరువాత వ్యతిరేక అభిప్రాయముగల శ్రీయుత రావి నారాయణరెడ్డిగారు, శ్రీయుత ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు మొదలగు జరుగుసభాచర్యలలో పాల్గొనమని అసమ్మతితెలుపుచు వెళ్ళిపోయిరి.

అవసరస్థాయిసంఘ సమావేశము (౩,౪) అర్దిబెహిష్తునాడు భువనగిరి (నల్లగొండ జిల్లా) లో జరుపుటకు నిర్ణయించబడెను.

గద్వాలకు

సర్కారీ నియోగులు

గద్వాలలో మునిసిపల్ సంఘమునకు ఎన్నికలు కావలెననియు ఎన్నికలు జరుగునని ప్రకటింపబడి అనేక నెలలు గడచినను పూర్తికాలేదట. అందువలన హైద్రాబాదు ప్రభుత్వము గద్వాల మునిసిపల్ సంఘానికి సర్కారీ నియోగి సభ్యులను, అందు ఇద్దరు సర్కారు ఉద్యోగులను నియమించినది. గద్వాలతాలూకాదారు వారికి అధ్యక్షులు, నాగప్పగారు దానికి సెక్రటరీ. మళ్లీ ఆజ్ఞ అయ్యేవరకు ఈసంఘము పనిచేయును.

కంచరగాడిదల తిండిని

ప్రజలకు అమ్ముట

బొంబాయి పురపాలక సంఘముయొక్క ప్రత్యేక సమావేశము ఈ ఫిబ్రవరినెల 3వ తేదీన జరిగినది. ఆ సమావేశమందు రతన్సీ అను నాయన బొంబాయినగరమునకు రేషను అధికారులు పూర్తిగా గోధుములను, ఇచ్చుటకు బదులు కొంత గోధుములు, ప్రతిరోజు ౨౦,౦౦౦ పౌనుల బార్లీని ఇచ్చు పద్ధతినవలంబించి బార్లీని బాట్లు చేసి ప్రజలకు అమ్మించుచున్నారనియు, దానివల్ల బొంబాయిపౌరుల ఆరోగ్యమునకు భంగము కలుగగలదనియు అభిప్రాయమును తెలిపి ఒక తీర్మానము కొరకు దానిని ప్రతిపాదించిరి. వారు ఉపన్యసించుచు ఆధాన్యము కంచరగాడిదలకు పెట్టదగినదేకాని మనుష్యులకు అర్హమైనది కాదనియు, దానిని పాట్లుచేయకుండ అట్లే ఇచ్చినను సరియైనదే అనియు చెప్పిరి.

తీర్మానమును బలపరచినట్టి బొంబాయిపురపాలక సంఘపు కాంగ్రెసుపార్టి కార్యదర్శియగు మాతీచద్ కపాడియాగారు ఉపన్యసించుచు బార్లీని కొంచెము ఎక్కువ మోతాదులో కలిపి చున్నారో అంతబార్లీని ఎందుకు తెప్పించినారో తెలియకున్నది. ఈ ధాన్యము [illegible] పశువులు తినుటకే యోగ్యమైనదని వారి అభిప్రాయము. ఇట్టి బార్లీని తినుటవల్ల ఆరోగ్యము చెడునని వైద్యుల అభిప్రాయము.

నారలనుమన్నట్లు బార్లీ అంతపుష్టికరమైనదే యనుచో దానిని పుష్టికరమైన సేనల కొరకై సైనికాధికారులకు ఎందుకు పంపరాదని కపాడియాగారు అడిగిరి.

ప్రస్తుతం బార్లీ [illegible] తెప్పించిన ధాన్యమునంతయు ఇంగ్లాండుకు పంపివేయుమని కపాడియాగారు చెప్పిరి. చివరకు తీర్మానము ఆమోదింపబడినది.

సంతాప సభ

డక్కన్ మానవసేవాసమితి యాజమాన్యమున.

శ్రీయుత శ్యామరావుకుమార్తెయును పరోపకారిణి బాలికాపాఠశాలలను అతిశ్రద్ధ త్యాగములతో చాలకాలమునడిపించిన శ్రీమతి శకుంతలమ్మగారి యకాలమరణమునకు శోకమును ప్రకటించుటకు సికింద్రాబాదు జుబిలీహాలులో ఫిబ్రవరి ౬వ తేదిఆదివారము సాయంత్రము ౬-౩౦ గంటలకు మహాజనసభ జరుపబడును. న్యాయమూర్తులగు శ్రీ ఆర్. యస్. నాయుడు గారు అధ్యక్షతవహించ నంగీకరించిరి.

మండడి కృష్ణకవి మృతి

మహబూబు నగరము తాలూకా పెదమండడి గ్రామవాసులును కవిశేఖర బిరుదాంకితులును కవులునుఅయిన వెంకటకృష్ణకవిగారు యీ స్వభాను మాఘ శు॥ 6 నాడు దివంగతులైరి.

ధార్వారుజిల్లాలో

తిండి కరువు

హుబ్లి ఫిబ్రవరి 3

పోయిన రెండువారాలనుండి హుబ్లినగరములో బియ్యములేవు. జొన్నలు ఈవారములో ధరలు చాల హెచ్చుగా లభించుచున్నవి. హుబ్లీనగరములో రేషనింగు ఉన్నను, రేషను దుకాణములలో ధాన్యములేవు. ధార్వారు, గదగు, నానబెరూరు మున్నగు గ్రామాలలో దాదాపు ఇదేపరిస్థితి ఏర్పడియున్నది. ధార్వారులో అవసరమైన వానికంటె ఎక్కువ ఆహారధాన్యాలున్నవని ప్రకటింపబడియుండెను. కాని ఆహారధాన్యముల సరఫరాకై పనిచేయు అధికారుల యొక్క అసమర్థతచేత కాకపోవుటవల్ల కరువుపుట్టినది.

[ఫ్రీప్రెస్ జర్నల్]

కలకత్తాలో రేషనింగు ప్రారంభము

కలకత్తాలో ఆహారపదార్థముల రేషనింగు జనవరి ౩౧వ తేదినుండి అమలులోకివచ్చెను. రేషను దుకాణాలలో బియ్యము, పిండి, గోధుమలు, సజ్జలు, చక్కెర జనవరి ౩౧ తేది ఉదయము నుండి రేషను కార్డు గలవారలకు ఇవ్వబడినవి.

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వపు ఆర్థికశాఖమంత్రియగు గులాంమహమ్మద్ గారును, గౌ॥ నవాబ్ ఖుసుజంగ్ బహాదర్ గారును జనవరి ౩౦వ తేదినగుల్బర్గా పోయిరి. వీరలు అలంద్, మాహాపూర్, షోలాపూర్, యాద్గిర్ లకుపోయి చూడగలరు.

సవరణ

తాము తమ ౩౧-౧-౪౪ తేదీన వెలువడిన గోలకొండ పత్రికలో "సబ్‌రిజిస్ట్రారు చర్యపై పెద్ద అధికారులకు మెమొ" అను శీర్షిక క్రింద మధిరసబ్‌రిజిస్ట్రారుగారు కమీషను ౧౫ రూప్యములు పుచ్చుకొని రశీదుయిచ్చిరని ప్రకటించబడినది. అటులగాక రూప్యములు కాదు ౧౦ రూప్యములని సవరింప ప్రార్థన.

వైరా ౧-౨-౪౪ } పాటిబండ్ల వేంకటసుబ్బయ్య చౌదరి

విద్యుచ్ఛక్తి సరఫరా తగ్గింపు

కాశీ జిల్లామేజిస్ట్రీటు ధార్మిక దేశరక్షణ నిబంధనల ననుసరించి ఫిబ్రవరి ౧౫వ తేదినుండి విద్యుచ్ఛక్తిని వ్యాపారపు పనులకు ఉపయోగించుకొనువారు తమ బల్బుల ఉపయోగము తగ్గించుకొనవలెనని ఆజ్ఞ జారీచేసినారు. ఏ సినిమాలో గాని రోజుకు రెండు ఆటలకు మించి జరుగరాదనియు, ప్రతి సినిమాలో ౨౦౦ కంటె ఎక్కువ విద్యుద్దీపము లుండ కూడదనియు మేజిస్ట్రేటు ఆజ్ఞనిచ్చెను. ఈ ఆజ్ఞను ఉల్లంఘించిన వారలకు మూడేండ్లవరకు కైదుశిక్ష గాని, జుర్మానా గాని, లేక రెండును విధించబడవచ్చును.

మదరాసు రాష్ట్రములో మధురజిల్లా ప్రదేశమునకు విద్యుచ్ఛక్తికి సరఫరాచేయు పైకారా జలవిద్యుచ్ఛక్తి సన్నగిల్లినందువల్ల పూర్వమువలె ఎక్కువ విద్యుచ్ఛక్తిని సరఫరాచేయుటకు మదరాసు ప్రభుత్వము కొత్త ఏర్పాటులను సూచించినారట.

౧౯౪౨-౪౩. జెయిళ్ల నివేదిక

౧౯౪౨-౪౩లోగా మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి జెయిళ్ళశాఖ పరిపాలన నివేదిక ప్రకటితమైనది. ఈసంవత్సరమంతటిలో జెయిళ్ళలో ౩౪౬౧ మంది ఖైదీలుండిరి. ౧౯౪౨-౪౩లో ౩౩౨౬ మంది మాత్రమే జెయిళ్ళలో నుండిరి. ఫౌజ్దారీ న్యాయస్థానముల యందు అభియోగముల విచారణ దీర్ఘకాలము సాగుచుండుటవల్ల జెయిళ్ళలో అవిచారణ పూర్తియగు నంతవరకు ఖైదీలు ఉంచబడుచుండుటయు, కొద్దికాలపు ఖైదు శిక్షలు విధించబడుచుండుటయు ఈసారి ఖైదీల సంఖ్య హెచ్చుటకు ముఖ్యకారణము అని చెప్పబడినది. కొద్దికాలపు ఖైదుశిక్షలు ఖైదుశిక్షల మొత్తములో ప్రతిశతి ౭౦.౭ సంతున ఉండెను.

సంవత్సర ప్రారంభమున జెయిళ్ళలో ౩౭౬౩ మంది ఖైదీలుండిరి. సంవత్సరమునందు ౧౩౬౨౪ మంది చేరిరి. వీరిలో ౧౩౩౧౫ మంది ఎప్పటికప్పుడు వదలివేయబడగా సంవత్సరాంతమున మొత్తము ౩౯౭౦ మందియుండిరి. వీరలలో ౩౪౧౦ మంది పురుషులు ౭౦మంది స్త్రీలు, ౧౯౪౦-౪౧ అంతమున ౩౭౬౩ మంది ఉండిరి.

మొత్తము ఖైదీలలో ప్రతిశతి ౯౫.౬ మంది కఠినఖైదుశిక్ష విధించబడినవారు, సామాన్యఖైదు విధించబడినవారలెక్క ప్రతిశతి ౧౪.౭ జెయిళ్ళలో చేర్చబడిన ఖైదీలలో ౪౫౨ మంది పూర్వము శిక్షలనుభవించి యున్నట్టివారలు, ఇందులో ౯ మంది పన్నిదిజెయిలులో నుండిరి.

ఖైదీలలో అక్షరజ్ఞానప్రచారము ఎప్పటివలెనే జరిగెను. వ్రాయచదువను తెలిసిన ఖైదీల సంఖ్య పూర్వసంవత్సరములోకంటె ప్రతిశతి౧.౧ వంతున తగ్గెను. మొత్తముమీద ౧౫౫మంది నరసరాయలు వ్రాయచదువను నేర్పించెను.

ఖైదీల మరణముల లెక్క పూర్వసంవత్సరములో కంటె ఎక్కువగా నుండినను ఖైదీల ఆరోగ్యము మొత్తముమీద మేలుగానుండినది. నివేదనకాలములో జైళ్ళ ఆస్పత్రులలోనికి ౬౦౨౬ మంది మాత్రమే చేర్చబడిరి ౧౯౪౨-౪౩లో ఇట్లు ౭౩౪౪ మంది చేర్చబడిరి.

నివేదనవత్సరమందు హైద్రాబాదు సెంట్రల్ జెయిలునుండి సరఫరాశాఖకు ౩౬౦౦౦ గట్టలు యివ్వబడినవి.

నివేదన సంవత్సరములో జెయిళ్ళశాఖకు ఖర్చు జైళ్ళబిల్డింగుల నిర్మాణమునకై అయినఖర్చుగాక రూ ౭౪౯౧౦౬-౧౧-౧౧. ౧౯౪౦ ఫసలీలో ఇట్టి ఖర్చు ౬౬౫,౪౬౪-౧౨-౫ ఈసారి ఖర్చు హెచ్చుటకు హేతువు ఆహారపదార్థముల ధర హెచ్చుటవల్ల జీవనపుఖర్చులు హెచ్చుటయని చెప్పబడినది.

రూ ౧౦ లక్షల ఖర్చుతో

యజ్ఞము

యుద్ధవిజయము ఉద్దేశ్యము

క్రొత్తఢిల్లీలో యుద్ధవిజయమునకై రూ ౧౦ లక్షలు ఖర్చుచేసి పెద్దయజ్ఞమును జరపించుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. ఇది ౧౧ రోజులు జరుగునట ౧౧౦౦ మంది పండితులు ౧౦ హోమకుండములలో నెయ్యి ఆహారపదార్థములు చక్కెర ఆహుతులు చేసెదరట. యజ్ఞశాలకై ౪౦ వేల ఇటుకలను తెప్పించినారు. రైలు ప్రయాణము లను ఎక్కువగా చేయరాదని ప్రచారముచేయబడుచున్నను హిందువులు ఎక్కువగా యజ్ఞమును చూచుటకై ఢిల్లీకి చేరుచున్నారు

హైద్రాబాదు నగరములో చావులు, పుట్టుకలు కనిపెట్టుటకై వెంటనే ఆ రు ఆఫీసులో నిజమైన సమాచారము తెలియజేయవలెను. తెలియజేయని వారు రూపాయలజుర్మానా కాగలదని శాసనములోనున్నదని పబ్లిక్ హెల్త్ శాఖ ప్రకటించుచున్నది.

౪౦. ౨౦ లక్షల దానము

బొంబాయి, ఫిబ్రవరి ౪. —

సర్ కావస్జీ జహంగీరుగారు రూ. ౨౦ లక్షల ధర్మాదాయనిధి నొకదానిని ఏర్పాటు చేసినారు దీనినుండి వచ్చెడి ఆదాయమును ధర్మకార్యాలకును ప్రజోపయోగముకొరకును వినియోగించెదరు దాతగారి మరణానంతరము ఈధర్మనిధిని పార్సీ మతస్థులకొరకు మాత్రమే వినియోగించవలెనని సదరు అధికారమీయబడినది.

నిజాంరాష్ట్రాంధ్రవిద్యార్థి

ప్రథమ మహాసభ

(స్వ-వి) హైదరాబాదు (దక్కను)

౩-౨-౧౯౪౪

నిజాంరాష్ట్ర ఆంధ్రవిద్యార్థి ప్రథమమహాసభ రెడ్డివిద్యార్థి వసతిగృహమందు గడచిన జనవరి ౩౦వ తేదిన ప్రారంభమయ్యెను—

ప్రార్థనానంతరము ఆహ్వాన సంఘాధ్యక్షులగు డాక్టర్ చెన్నారెడ్డి గారుపన్యసించుచు ౧౯౪౦లో స్థాపితమైనవాటినుండి నిజాంరాష్ట్ర విద్యార్థి మహాసభ చేయుచున్న కార్యక్రమమును, ఈ ప్రథమమహాసభను జరుపుటకు ప్రభుత్వమువారి అనుమతిని సాధించుటకై చేసిన యత్నములను తెలిపిరి. శాంతముగా, న్యాయ్యమైన విద్యార్థి సమస్యలను పరిష్కరించుటకును, విద్యార్థుల హక్కులను రక్షించుటకును యీ సంస్థ ఏర్పడినట్లు తెలిపి, రాజకీయాందోళనగాని, విప్లవచర్యలుగాని ఈసంస్థయొక్క ఉద్దేశ్యములు కావనివారనిరి విద్యార్థులు విద్యార్థి మిత్రులు ఈసంస్థలో ఎక్కువగా చేరి ఆహారసమస్య విషయమున విద్యార్థులకుపస్థిత త్యాగ అనువివరణచేయుట, వయోజనవిద్యాప్రచారమునందు గ్రంథాలయములను స్థాపించుట మున్నగు నిర్మాణకార్యములకు తోడ్పడవలెనని చెన్నారెడ్డిగారు తెలిపిరి—

అధ్యక్షులగు శ్రీరాజా బహద్దర్ వెంకటరామారెడ్డిగారు పన్యసించుచు విద్యార్థుల బాగోగులను గురించి చర్చించుటకు ఈ సంస్థ ఉండవలసినదేనని యు, న్యాయ్యమైన కోరికలను విద్యార్థులు తమ పెద్దలకు తెల్పినచో తామన్ని విధముల వాటిపరిష్కారానికి తోడ్పడగలమనిరి. విద్యార్థులు వివాదములలోను, రాజకీయములలోను జోక్యము కలుగజేసుకోక ఆహారపుకొరతబాధను తొలగించుటకై పనిచేయుసంస్థలకు తోడ్పడుట మున్నగునిర్మాణకార్యములను చేయవలెనని అనివార్యమైనశిక్షణ రకాల్యాలందుట వే శ్రీ రాజగోపాలాచారిగారు ఈమహాసభ ప్రారంభోత్సవమును జరుపజాలనందుకు మహాసభ సమావేశములతోపాటు తమకును విచారముగనుండినట్లు అధ్యక్షులవారు తెలిపిరి.

తర్వాత బూర్గుల రామకృష్ణారావుగారు ఉపన్యసించుచు అధ్యక్షులవారిచ్చినట్టి సలహాలనే విద్యార్థులకిచ్చిరి.

జనవరి ౩౧వ తేది సాయంకాలము శ్రీరాజా బహద్దరు గారు రాజాలనందున మహాసభకు డాక్టర్ చెన్నారెడ్డిగారు అధ్యక్షతవహించిరి. 'తెలంగాణాలో విద్యార్థుల కార్యక్రమము' అను విషయమునుగురించి శ్రీదాసు త్రివిక్రమరావు గారు (ఎం. ఏ., బార్‌ఎట్‌లా) ఉపన్యసించిరి. మహమ్మద్ ఖాసింఖాన్ గారు 'ఆంధ్రభాష'అను విషయమును గురించి ఉపన్యసించిరి.

తర్వాత తీర్మానముల ప్రతిపాదన ఆమోదన జరిగెను. (౧) హైదరాబాదు నగరమందు ఆంధ్రబాలికలకు వారల మాతృభాషలో విద్యనేర్పు ఏర్పాటుగల బాలికల ఉన్నతపాఠశాలలను ఉస్మానియా విద్యాపీఠమునకు అనుబంధముగా చేర్చుకొనవలెననియు, (౨)విద్యాశాలలు మున్నగు ప్రభుత్వసంస్థలయొక్క గ్రంథాలయములయందు, ముఖ్యముగా విద్యాపీఠమందును, స్టేట్ లైబ్రేరీలోను, ఆంధ్రభాషకు తగినస్థానము నీయవలెననియు, (౩) విద్యాపీఠపరీక్షలలో ఆంధ్రభాషయందు ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమానములను, విద్యార్థివేతనములనిచ్చి ప్రభుత్వమువారును ప్రజాసంస్థలును ఆంధ్రభాషాభివృద్ధిని ప్రోత్సహించవలెననియు. రకాగిదములు, కలములు మున్నగు విద్యోపకరణముల ధరలు విపరీతముగ వృద్ధిజెందియున్నవిగావున. వాటిపై ప్రభుత్వమువారు కంట్రోలుపెట్టవలెననియు, ఇంటింటికి నెలకు నేరు, నేరున్నరమాత్రమే కిరసనాయిలు ఇచ్చుటవల్లను, కొత్తయిండ్లకు విద్యుద్దీపాల నీయకపోవుటవల్లను, పాతయిండ్లలో ఇచ్చేవిద్యుచ్ఛక్తి చాలనందువల్ల విద్యార్థులకు ప్రత్యేకముగ పరీక్షలకు ముందు చదువువిషయములో చిక్కులు కలుగుచున్నవనియు, (౪) మాతృభాషలలో విద్యనేర్ప వలెననియు, నిజాంరాష్ట్రమందు ఉర్దూమాతృభాషగా లేనివారలు మాతృభాషను నేర్వవలెననిచో దానితోపాటు ఉర్దూ ఇంగ్లీషులను మరిరెండు భాషలను నేర్వవలసివచ్చుటవలన. ఉర్దూ మాతృభాషగాగలవారితో పోటీయందు అసమానత్వ మేర్పడుచున్నదనియు, ఇప్పుడుండే కళాశాలలలో ప్రవేశము లభించక అనేకులు విద్యార్థులు నిరుత్సాహులగుచున్నారు, కావున ఇంకను ఎక్కువ కళాశాలలను స్థాపించుటకై ప్రజాసంస్థలకు అనుమతినీయవలెననియు తీర్మానము లామోదించబడినవి—

నేటి రాత్రి

జీవన జ్యోతి

మనోరంజకమైనటువంటి గొప్పతెలుగుసాంఘిక చిత్రము,

దీనిని చూచి మీరు సంతోషములో ఉప్పొంగెదరు.

నటీనటులు — కమల, నారాయణరావు, ఉషారాణి, రామకృష్ణారావు, మొదలగువారు.

హిమాయత్ నగర్ రోడ్ **త్రిలోకసుందరి టాకీసు** నారాయణగూడ డిపో దగ్గర.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.